




జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు



సందేశం టైమ్స్ జాతీయ తెలుగు దిన పత్రిక

సందేశం టైమ్స్ జాతీయ తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి జిల్లాల నియోజకవర్గాల ఇన్చార్జిలు మరియు మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను ఆసక్తి గలవారు సంప్రదించండి.

శెట్టి వెంకటేష్ గౌడ్ సీఈవో

సెల్ నెంబర్ : 9052045 435,9542522611.



| మంగళవారం 24 ఫిబ్రవరి 2026 | పేజీలు 04 | వెల రూ: 2/- | సంపుటి 01 ,సంచిక 267 | ప్రచురణ : తెలంగాణ & ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : కాసే అమృత |
|---|---|---|---|---|---|


## హుజూర్నగర్ రామస్వామి గుట్ట వద్ద ఇందిరమ్మ ఇండ్లు తనిఖీ – త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశం



సందేశం టైమ్స్, సూర్యాపేట, ఫిబ్రవరి 24: తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హుజూర్నగర్‌లోని రామస్వామి గుట్ట వద్ద నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల బ్లాక్‌లను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి, త్వరలో ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోనే ప్రతిష్ఠాత్మకంగా, భారీ ఎత్తున నిర్మిస్తున్న ఈ గృహాలను నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని, అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, నిరంతర విద్యుత్ సరఫరా వంటి అన్ని మౌలిక సదుపాయాలు పూర్తి చేసి ప్రారంభానికి అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో హుజూర్నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, హౌసింగ్ పీడీ సిద్ధార్థ, హార్టికల్చర్ మరియు సెరికల్చర్ పీడీ నాగయ్య, తహసీల్దార్ కవిత తదితర అధికారులు పాల్గొన్నారు.



## ప్రజావాణి పిర్యాదులపై సత్వర చర్యలు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశం

సందేశం టైమ్స్, సూర్యాపేట, ఫిబ్రవరి 24: తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రజావాణి పిర్యాదులపై అధికారులు సత్వరమే చర్యలు తీసుకుని పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన ఆయన, వివిధ శాఖలలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న పిర్యాదులను శాఖల వారీగా ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని సూచించారు. అలాగే రాష్ట్ర స్థాయి ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను కూడా తక్షణమే క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా భూ సమస్యలకు సంబంధించిన 48 దరఖాస్తులు, జిల్లా పంచాయతీ అధికారికి 8, వైద్య ఆరోగ్య శాఖకు 7, డీఆర్‌డీఓకు 6, మిగిలిన 30 వివిధ శాఖలకు చెందినవిగా మొత్తం 99 దరఖాస్తులు స్వీకరించబడినట్లు కలెక్టర్ తెలిపారు. వీటిని పరిష్కారానికి శాఖల వారీగా పంపినట్లు చెప్పారు. కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ కే. సీతారామారావు, మహిళా శిశు సంక్షేమ అధికారి కే. నర్సింహారావు, డీఎస్‌సీడీఓ కే. దయానంద రాణి, డీఈఓ అశోక్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి శంకర్, పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్ తదితర అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.



## అంతర్జాతీయ మహిళా దినోత్సవ పోస్టర్–2026 ఆవిష్కరణ – మార్చి 6 వేడుకలకు మంత్రి సీతక్కకు ఆహ్వానం

సందేశం టైమ్స్, హైదరాబాద్, ఫిబ్రవరి 24: దనసరి అనసూయ గౌరవ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి మరియు మహిళా & శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (TGO) మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం–2026 కార్యక్రమానికి రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మార్చి 6, 2026న జరగనున్న మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని టీజీఓ మహిళా విభాగం మంత్రి గారిని ఆహ్వానించింది. అనంతరం టీజీఓ ప్రతినిధులు ఉద్యోగులకు సంబంధించిన పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా, వాటి పరిష్కారంపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో టీజీఓ కేంద్ర సంఘం అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి బి. శ్యామ్, మహిళా విభాగం చైర్‌పర్సన్ డా. దీపా రెడ్డి, కోశాధికారి జి. శాంతిశ్రీ, శిరీష, సంతోష్, జయశ్రీ, రేవతి, డా. చైతన్య, డా. రమాదేవి, డా. శైలజ, డా. అనిత రెడ్డి, రోజా, జ్యోతి, పవిత్ర, అలివేలు, సైదమ్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్మీడియట్, పదవ తరగతి వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి..

సందేశం టైమ్స్,సూర్యాపేట, ఫిబ్రవరి 24: తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ త్వరలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్, పదవ తరగతి వార్షిక పరీక్షలకు అన్ని శాఖలు సమన్వయంతో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 25 నుండి మార్చి 18 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు, మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు పదవ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. విద్యాశాఖ, రెవెన్యూ, పోలీస్, వైద్య, సమాచార, పంచాయతీరాజ్, రవాణా, విద్యుత్, ఆర్టీసీ, ట్రెజరీ, పోస్టల్, మున్సిపల్ శాఖల అధికారులతో సమావేశమై పరీక్షల నిర్వహణలో ఎటువంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రశాంతంగా, పారదర్శకంగా పరీక్షలు నిర్వహించేందుకు భద్రతా చర్యలు, రవాణా సౌకర్యాలు, వైద్య సేవలు, నిరంతర విద్యుత్ సరఫరా, ప్రశ్నాపత్రాల రవాణా మరియు భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రశ్న, జవాబు పత్రాలను పోలీస్ బందోబస్తు మధ్య డోర్ క్లోజ్డ్ వాహనాలలో మాత్రమే తరలించాలని ఆదేశించారు. జిల్లాలో 69 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పర్యవేక్షణ కోసం ఫ్లైయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా అదనపు బస్సులు నడపాలని, పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్ర వాతావరణం కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కే. సీతారామారావు, డీఈఓ అశోక్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి భాను నాయక్, డీపీఓ యాదగిరి, పోలీస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలిలో రూ.1.76 లక్షలకు చదరపు గజం – హౌసింగ్ బోర్డు స్థలాలకు మళ్లీ భారీ డిమాండ్

సందేశం టైమ్స్, హైదరాబాద్, ఫిబ్రవరి 24: నగరంలోని పలు ప్రాంతాల్లో హౌసింగ్ బోర్డు భూములకు మరోసారి భారీ డిమాండ్ నెలకొంది. గచ్చిబౌలిలో చదరపు గజానికి రూ.1.76 లక్షలు, కూకట్‌పల్లి బాలాజీ నగర్‌లో చదరపు గజానికి రూ.1.64 లక్షల ధర పలికింది. తెలంగాణ హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ వేలం ద్వారా గచ్చిబౌలి, భౌరంపేట్, బాలాజీ నగర్, చింతల్ తదితర ప్రాంతాల్లోని 14 స్థలాలు విక్రయించబడగా, సోమవారం కెపిహెచ్‌బి కమ్యూనిటీ హాల్‌లో జరిగిన వేలం పాటలో సుమారు 50 మంది బిడ్డర్లు పాల్గొన్నారు. గచ్చిబౌలిలో 263 చదరపు గజాల ప్లాట్‌కు రూ.50 వేల కనీస ధర నిర్ణయించగా చదరపు గజం రూ.1.76 లక్షలకు అమ్ముడైంది. కూకట్‌పల్లి బాలాజీ నగర్‌లోని 266 చదరపు గజాల ప్లాట్ చదరపు గజం రూ.1.64 లక్షలకు విక్రయించబడింది. చింతల్ ప్రాంతంలో ఓపెన్ ప్లాట్లు చదరపు గజం రూ.84 వేల, రూ.74 వేల ధరలకు అమ్ముడైనట్లు హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ వి.పి. గౌతం తెలిపారు. మొత్తంగా ఈ విక్రయాల ద్వారా రూ.34.27 కోట్ల ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు.

## కర్ల రాజేష్ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు – జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సందేశం టైమ్స్, సూర్యాపేట, ఫిబ్రవరి 24: తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఇటీవల మరణించిన కర్ల రాజేష్ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం కోదాడలోని కర్ల రాజేష్ నివాసానికి స్వయంగా వెళ్లి ఆయన తల్లి కర్ల లలితకు ఇంటి మంజూరి ఉత్తర్వుల ప్రతిని అందించారు. ఈ సందర్భంగా మంజూరు చేసిన ఇందిరమ్మ గృహ నిర్మాణాన్ని రెండు నుండి మూడు నెలల్లో పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని సంబంధిత హౌసింగ్ ఏఈకు ఆదేశించారు. పనుల్లో ఎలాంటి జాప్యం చేయొద్దని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, హౌసింగ్ ఏఈ జెఎస్ఎన్ మూర్తి, ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద రాణి, తహసీల్దార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## గ్లోబల్ వాల్యూ క్రియేషన్ హబ్‌గా హైదరాబాద్ – 'ది హార్ట్ ఫోర్డ్ ఇండియా టెక్నాలజీ సెంటర్' ప్రారంభం



సందేశం టైమ్స్, హైదరాబాద్, ఫిబ్రవరి 24: దుద్దిళ్ల శ్రీధర్ బాబు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హైదరాబాద్‌ను ఐటీ మాత్రమే కాకుండా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్, ఏరోస్పేస్, మాన్యుఫ్యాక్చరింగ్, ఫిన్‌టెక్, డీప్ టెక్, రిటైల్ తదితర రంగాల్లో 'గ్లోబల్ వాల్యూ క్రియేషన్ హబ్'గా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తెలంగాణ యువతను 'రెడీ టు వర్క్ ఫోర్స్'గా తీర్చిదిద్దడం, ఆవిష్కరణలకు ఊతమిచ్చే గ్లోబల్ ఇన్నోవేషన్ ఎకోసిస్టం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. సోమవారం నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో అంతర్జాతీయ బీమా దిగ్గజం The Hartford సంస్థ 1.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో, 1200 మంది ఉద్యోగుల సామర్థ్యంతో ఏర్పాటు చేసిన 'ది హార్ట్ ఫోర్డ్ ఇండియా టెక్నాలజీ సెంటర్'ను మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. రెండు శతాబ్దాల చరిత్ర కలిగిన హార్ట్ ఫోర్డ్ సంస్థ హైదరాబాద్‌ను తన అంతర్జాతీయ విస్తరణలో భాగంగా ఎంపిక చేసుకోవడం ఇక్కడి ప్రతిభకు, డిజిటల్ ఇంజనీరింగ్ నాయకత్వానికి దక్కిన గుర్తింపుగా పేర్కొన్నారు. ఈ కేంద్రం ద్వారా ఏఐ, రిస్క్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఆధునిక బీమా రంగంలో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. నగరంలో ఇప్పటికే 400కు పైగా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు పనిచేస్తున్నాయని, వాటిని కేవలం బ్యాక్ ఎండ్ ఆపరేషన్లకు పరిమితం చేయకుండా గ్లోబల్ వాల్యూ సెంటర్లుగా అభివృద్ధి చేసే వ్యూహాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. పారదర్శక పాలన, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సంస్కరణలు, ఆధునిక డిజిటల్ మౌలిక సదుపాయాలు తెలంగాణను అంతర్జాతీయ సంస్థల ప్రాధాన్య గమ్యస్థానంగా నిలబెడుతున్నాయని వివరించారు. కార్యక్రమంలో హార్ట్ ఫోర్డ్ ప్రెసిడెంట్ మోరిస్ టూకర్, సీఎంసీఓ క్లైర్ బర్న్స్, సీఐఓ శేఖర్ పన్నాల, హార్ట్ ఫోర్డ్ ఇండియా ఎండీ సూర్య తమ్మిరాజు, సీటీఓ ఇమ్రాన్ మాలిక్ తదితరులు పాల్గొన్నారు.



## మార్చి 16 నుంచి 30 వరకు శాసనసభ సమావేశాలు – 16న గవర్నర్ ప్రసంగం, 20న రాష్ట్ర బడ్జెట్

సందేశం టైమ్స్, హైదరాబాద్, ఫిబ్రవరి 24: రాష్ట్ర శాసనసభ సమావేశాలు మార్చి 16 నుంచి 30 వరకు నిర్వహించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. మార్చి 16న సమావేశాలు ప్రారంభమై గవర్నర్ ప్రసంగంతో తొలి రోజు కార్యక్రమాలు జరుగనున్నాయి. అనంతరం మార్చి 20న రాష్ట్ర బడ్జెట్‌ను ఆర్థిక శాఖ మంత్రి సభలో ప్రవేశపెట్టనున్నారు. బడ్జెట్‌పై చర్చలు, వివిధ శాఖల అనుమాన నివృత్తి, డిమాండ్లపై చర్చలు తదితర అంశాలు ఈ సమావేశాల్లో చోటు చేసుకోనున్నాయి. రాష్ట్రానికి సంబంధించిన కీలక విధాన నిర్ణయాలు, అభివృద్ధి ప్రణాళికలు ఈ సమావేశాల్లో ప్రాధాన్యత పొందనున్నాయి.

# వన్ హెల్త్ పైలెట్ ప్రాజెక్ట్ అమలుకు సంగారెడ్డి జిల్లా ఎంపిక




హైదరాబాద్, సందేశం టైమ్స్ ప్రతినిధి : భారత ప్రభుత్వ ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (NCDC), యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (UNDP) సంయుక్తంగా చేపట్టనున్న 'వన్ హెల్త్' పైలెట్ ప్రాజెక్ట్ అమలు కోసం సంగారెడ్డి జిల్లా ఎంపికైంది. ఈ ప్రాజెక్ట్ ఫీల్డ్ అంచనాలో భాగంగా ఎన్‌సీడీసీ బృందం సోమవారం జిల్లాలో పర్యటించి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను మర్యాదపూర్వకంగా కలిసి ప్రాజెక్ట్ లక్ష్యాలు, అమలు విధానం మరియు వివిధ శాఖల సమన్వయంపై చర్చించింది. అనంతరం ఈ బృందం జిల్లా ప్రయోగశాల టీ-హబ్‌ను సందర్శించి అక్కడి పరీక్షా సదుపాయాలు, డిజిటల్ నివేదిక వ్యవస్థలను పరిశీలించడమే కాకుండా, సంగారెడ్డి ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే జూనోటిక్ వ్యాధుల నివారణ చర్యలపై సమీక్ష నిర్వహించింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో వెటర్నరీ, అటవీ, వ్యవసాయ, మున్సిపల్, కాలుష్య నియంత్రణ మండలి వంటి పలు శాఖల ప్రతినిధులతో పాటు ఇక్రిశాట్ (ICRISAT) ప్రతినిధులతో సంప్రదింపుల సమావేశం ఏర్పాటు చేసి, అనంతరం మంజీరా వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని సందర్శించారు. వివిధ శాఖల్లోని డిజిటల్ వ్యవస్థల అధ్యయనం, ఆసుపత్రుల సామర్థ్య అంచనా మరియు మౌలిక వసతుల పరిశీలనే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశమని, ఈ విధానం ద్వారా వ్యాధులను ముందస్తుగా గుర్తించి నియంత్రించడం సాధ్యమవుతుందని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎం. వసంతరావుతో పాటు డా. అతుల్ ఆనంద్, డా. సంజీవ్ సైని, డా. వెట్రివేల్ తదితర వైద్య నిపుణులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా నూతన మున్సిపాలిటీ అభివృద్ధి చేయాలి: చైర్మన్ సిహెచ్ కుమార్ గౌడ్







సందేశం టైమ్స్,గుమ్మడిదల, ఫిబ్రవరి 24 (సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టి. సంగమేశ్వర్): గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాల్లో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని మున్సిపల్ చైర్మన్ సిహెచ్ కుమార్ గౌడ్ అన్నారు. నూతన కౌన్సిలర్ల బాధ్యతల స్వీకార కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ చిన్నమ్మాయిల్ అంజి రెడ్డి హాజరై మాట్లాడారు. పార్టీ రాజకీయాలను పక్కన పెట్టి వార్డుల సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. అత్యవసర సమస్యల పరిష్కారానికి ప్రతి వార్డ్ కౌన్సిలర్‌కు రూ.5 లక్షలు కేటాయించే ప్రతిపాదనకు చైర్మన్ ఆమోదం తెలిపినట్లు తెలిపారు. దోమడుగు గ్రామంలో తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు, నల్లకుంట సమస్య పరిష్కారం, అన్నారం గ్రామంలో పల్లె దవాఖాన స్థలం కేటాయింపు, అసంపూర్తిగా ఉన్న పశువైద్యశాల నిర్మాణం వంటి అంశాలపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రధాన సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు అధికారులు, కౌన్సిలర్లు సమన్వయంతో పనిచేయాలని చైర్మన్ కోరారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ దశరథ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## పదవ తరగతి వార్షిక పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు – జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

సందేశం టైమ్స్, సంగారెడ్డి, ఫిబ్రవరి 24: పి. ప్రావీణ్య జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సంగారెడ్డి జిల్లాలో నిర్వహించనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్‌లో నిర్వహించిన సమన్వయ సమావేశంలో పరీక్షల ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష చేపట్టిన ఆమె, మార్చి 14 నుండి ఏప్రిల్ 15 వరకు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 24,657 మంది విద్యార్థులు ఎస్సెస్సీ పరీక్షలకు హాజరుకానుండగా, వారి కోసం 123 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. విద్యార్థులు సమయానికి ముందుగానే కేంద్రాలకు చేరుకునేలా అవగాహన కల్పించాలని, కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేసి తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని స్పష్టం చేశారు. ప్రతి కేంద్రంలో తాగునీరు, పరిశుభ్రత, నిరంతర విద్యుత్ సరఫరా, ప్రథమ చికిత్స సదుపాయాలు కల్పించాలని, ఫుల్‌టైమ్ స్కావెంజర్‌ను నియమించి మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. పరీక్ష సమయాలకు అనుగుణంగా బస్సులు నడపాలని ఆర్‌టీసీ అధికారులకు సూచిస్తూ, ఎంఈఓలు కేంద్రాలను ముందస్తుగా తనిఖీ చేసి మౌలిక వసతులు సిద్ధంగా ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలన్నారు. ప్రశ్నాపత్రాలు, ఆన్సర్ షీట్లను కట్టుదిట్టమైన భద్రత మధ్య తరలించాలని, పరీక్షా కేంద్రాల్లో సెల్‌ఫోన్లకు అనుమతి లేదని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన ఈ పరీక్షలను అత్యంత బాధ్యతతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోవిందురామ్, డీఎంఅండ్‌హెచ్‌ఓ డా. వసంత్ రావు, పోలీసు, ఆర్‌టీసీ, పోస్టల్, విద్యుత్, ట్రాన్స్‌పోర్ట్ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ప్రజావాణి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోవాలి

సందేశం టైమ్స్, సంగారెడ్డి, ఫిబ్రవరి 24 (సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టి. సంగమేశ్వర్): ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల కారణంగా తాత్కాలికంగా నిలిపివేసిన కార్యక్రమం సోమవారం నుంచి యథావిధిగా పునఃప్రారంభమై జిల్లా కలెక్టరేట్ ఫిర్యాదుల మందిరంలో నిర్వహించబడింది. అదనపు కలెక్టర్ మాధురి, ఉప కలెక్టర్ ఉమా హారతి, జిల్లా పరిషత్ ప్రధాన కార్యనిర్వహణాధికారి జానకి రెడ్డి, ఆదాయ విభాగాధికారులు రాజేందర్, దేవుజ తదితరులతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి 38 వినతులను స్వీకరించి సంబంధిత శాఖలకు పంపించి నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించాలని ఆదేశించారు. విద్య, వైద్య, ఆదాయ, మహిళా-శిశు సంక్షేమం, దివ్యాంగుల సంక్షేమం, గృహనిర్మాణం, గ్రామీణాభివృద్ధి, రవాణా, నీటిపారుదల, భూ సర్వే-భూ రికార్డులు, బీసీ సంక్షేమం, పంచాయతీ రాజ్, మున్సిపల్ తదితర శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# మదీనా బ్యాంగిల్స్ స్టోర్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హాజరు



సందేశం టైమ్స్, సంగారెడ్డి, ఫిబ్రవరి 24 (సందేశం టైమ్స్ సంగారెడ్డి టౌన్ ప్రతినిధి బి. సంగమేశ్వర్): సదాశివపేట పట్టణంలోని శాస్త్రి రోడ్డులో కొత్తగా ప్రారంభమైన సోహెల్ మదీనా బ్యాంగిల్స్ స్టోర్ ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఇఫ్తార్ విందును కూడా ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హాజరై స్టోర్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లిం సోదరసోదరీమణులకు అత్యంత పవిత్రమైనదని, ఉపవాస దీక్షల ద్వారా ఆత్మశుద్ధి, సేవాభావం పెంపొందుతుందని పేర్కొన్నారు. అల్లా దయ ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, లతీఫ్, కామెల్, కలీం పటేల్, వాజిద్, మోటు నాయక్, పైల్వాన్ రోషన్ పటేల్, కుద్దూస్, కలీం బాబా, నాగుల విజయ్ కుమార్, డాకురి అశోక్ గౌడ్, తులసి పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఇఫ్తార్ విందులో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని నిర్వాహకులను అభినందించారు.

# మేడికుందలో ఉపాధి హామీ పనులకు శ్రీకారం



సందేశం టైమ్స్, వట్పల్లి, ఫిబ్రవరి 24 (సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టి. సంగమేశ్వర్): సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల్ పరిధిలోని మేడికుంద గ్రామంలో గ్రామీణ పేదల కరువు, నిరుద్యోగం, వలసలు, పేదరికం నివారణ లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ యాజమాన్య పథకం కింద నేడు పనులు ప్రారంభమయ్యాయి. సర్పంచ్ యన్. చంద్రకళ, ఉపసర్పంచ్ నిర్మల, గ్రామ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ మరియు ఆత్మ కమిటీ చైర్మన్ కాచూర్ రావు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆత్మ కమిటీ చైర్మన్ కాచూర్ రావు మాట్లాడుతూ, “గ్రామీణ కార్మికులకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాభివృద్ధికి తోడ్పడే ఈ పథకాన్ని ప్రతి అర్హ కుటుంబం సద్వినియోగం చేసుకోవాలి” అని గ్రామ ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు మొత్తం పాల్గొన్నారు.



## రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే: మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ధీమా

సందేశం టైమ్స్, సంగారెడ్డి, ఫిబ్రవరి 24 (సందేశం టైమ్స్ సంగారెడ్డి టౌన్ ప్రతినిధి బి. సంగమేశ్వర్): సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన గెలిచిన మరియు పోటీ చేసిన కౌన్సిలర్లు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు కౌన్సిలర్లను శాలువాలతో సన్మానించి అభినందించారు.మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందడం ఆనందకరమని, స్వల్ప మెజారిటీలతో ఓడిన వారూ నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. గెలిచిన వారితో పాటు పోరాడి ఓడిన అభ్యర్థుల పోరాటస్ఫూర్తిని కొనియాడుతూ ప్రజల ఆశీస్సులు, కార్యకర్తల కృషితో రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంగారెడ్డి, సదాశివపేట ప్రాంతాలకు చెందిన పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జోగిపేట వాసికి ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్ అందజేసిన మంత్రి దామోదర రాజనర్సింహ



సందేశం టైమ్స్ ,సంగారెడ్డి, ఫిబ్రవరి 24 (సందేశం టైమ్స్ అందోల్ టౌన్ ప్రతినిధి బి. రమేష్ బాబు): ప్రజల ఆరోగ్యానికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా మరో ముందడుగు వేసింది. తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జోగిపేట 16వ వార్డుకు చెందిన గంజి మల్లేశం అనే దీర్ఘకాల ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్, బైప్యాప్ యంత్రాన్ని అందజేశారు.ఆర్థిక ఇబ్బందులతో నెలకు సుమారు 10 వేల రూపాయల వ్యయంతో యంత్రాలను అద్దెకు వినియోగిస్తున్న కుటుంబ పరిస్థితిని గుర్తించి, మున్సిపల్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మినిస్టర్ క్వార్టర్స్‌లో స్వయంగా పరికరాలను అందజేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మల్లేశం కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




## మహిళా సమాఖ్య భవనానికి భూమి పూజ

సందేశం టైమ్స్, మెదక్, ఫిబ్రవరి 24 (సందేశం టైమ్స్ మెదక్ జిల్లా ఇంచార్జి అనిల్ కుమార్): రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ గారి కృషితో ఆందోల్ నియోజకవర్గంలోని అల్లాదుర్గ్ మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో, అల్లాదుర్గ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి ఆధ్వర్యంలో మహిళా సమైక్య భవనానికి భూమి పూజ జరిగింది.ఈ కార్యక్రమంలో కొప్పుల శేషారెడ్డి, ఏఈ పీఆర్ రమేష్, పంచాయతీ కార్యదర్శి తుకారం, సర్పంచ్ గోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ సాయిలు, గ్రామ పార్టీ అధ్యక్షుడు సాయిలు, మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, మాజీ ఎంపిటీసీ లక్ష్మయ్య, నెంబర్ రమేష్, సాయిలు, సురేందర్, నవీన్, వెంకట్, నాయకులు రాజిరెడ్డి, శ్రీను, ప్రభు మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## చౌటకూర్‌లో తొలి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ఘనంగా




సందేశం టైమ్స్,చౌటకూర్ మండల్, ఫిబ్రవరి 24 (సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టి సంగమేశ్వర్): సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల కేంద్రంలో నిర్మితమైన తొలి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం కోన్యాల యేసుమణి రత్నం నివాసంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుభాష్ రెడ్డి పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే సర్పంచ్ రామ్ రెడ్డి, ఎంపీడీవో శంకర్, ఎంపీఓ సువర్ణ, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రామ గౌడ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు వర్కల రమేష్, ఉపసర్పంచ్ నాగరాణి కృష్ణ, వార్డు సభ్యులు గౌరీమియా, చక్రపాణి, గంగారం తదితరులు హాజరయ్యారు.పేదలకు గృహ వసతి కల్పించే ఇందిరమ్మ ఇళ్ల పథకం గ్రామ అభివృద్ధికి దోహదపడుతుందని నాయకులు పేర్కొన్నారు.



## శ్రీ భక్త మార్కండేయ మందిరం వార్షికోత్సవంలో పాల్గొన్న జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్

సందేశం టైమ్స్, నారాయణఖేడ్, ఫిబ్రవరి 24 (సందేశం టైమ్స్ నారాయణఖేడ్ నియోజకవర్గం ఇంచార్జి టి చంద్రశేఖర్): నారాయణఖేడ్ పట్టణ సమీపంలోని వెంకటాపూర్ చౌరస్తాలో గల శ్రీ భక్త మార్కండేయ మందిరం తొలి వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి.ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు గుర్రపు మచ్చేందర్ హాజరై స్వామివారి దర్శనం చేసి వేద పండితుల ఆశీర్వాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సన్మానించారు.కార్యక్రమంలో రాష్ట్ర ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ అనుముల మారుతి, బెల్లాపూర్ గ్రామ నాయకుడు బస్వరాజ్ పాటిల్, ఆలయ కమిటీ సభ్యులు నర్సింలు, అనంతరం, శ్రీనివాస్ బశెట్టి, సంగన్న, అంబదాస్, గోస్కే శ్రీనివాస్, ఆధ్యాత్మిక వేత్త రామకృష్ణ, జీఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు హర్షవర్ధన్ రెడ్డి, హన్మండ్లు తదితరులు పాల్గొన్నారు.

## మర్వేల్లి గ్రామంలో శ్రీ నల్లపోచమ్మ గుడికి భక్తుల బోనాల సమర్పణ



సందేశం టైమ్స్, వట్పల్లి, ఫిబ్రవరి 24: సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలంలోని మర్వేల్లి గ్రామంలో గల శ్రీ శ్రీశ్రీ నల్లపోచమ్మ దేవస్థానంలో భక్తులు భక్తిశ్రద్ధలతో భోనాలను సమర్పించారు. మన్నే వారి కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఊరేగింపు గొల్ల బిర్లా డోలు సప్పులతో, శివసత్తుల నాట్యాలతో ఉత్సాహభరితంగా సాగింది. భక్తులు వడిబియ్యం నైవేద్యంగా సమర్పించి అమ్మవారిని ప్రార్థించారు. "గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాం" అని మన్నే జగదీశ్వర్ తెలిపారు. అనంతరం వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేయగా, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మన్నే వారి కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే కుమారుడి విందు కార్యక్రమంలో పాల్గొన్న నేషనల్ హ్యూమన్ రైట్స్ బృందం

సందేశం టైమ్స్, నారాయణఖేడ్, ఫిబ్రవరి 24: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణ కేంద్రంలో సోమవారం నారాయణఖేడ్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవరెడ్డి కుమారుడు అనురాగ్ రెడ్డి రిసెప్షన్ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా రాష్ట్ర వైస్ చైర్మన్ వై. పండరి, జిల్లా అధ్యక్షులు బైండ్ల కృష్ణ, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రభాకర్, న్యాల్‌కల్ మండల అధ్యక్షులు నవీన్ కుమార్ తదితరులు పాల్గొని అనురాగ్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు

# సింగూర్ గురుకుల హాస్టల్‌లో విద్యార్థులపై దౌర్జన్యం – పీటీ కృష్ణపై చర్యల డిమాండ్

సందేశం టైమ్స్, సంగారెడ్డి, ఫిబ్రవరి 24: సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల్‌లోని సింగూర్ గురుకుల హాస్టల్‌లో పీటీ కృష్ణ విద్యార్థులపై ఇష్టారాజ్యంగా ప్రవర్తించిన ఘటనపై ఫిర్యాదులు వెలువడ్డాయి. 9వ తరగతి చదువుతున్న మన్నే సోమేశ్వర్ తన తండ్రికి ఫోన్ చేసి పరిస్థితిని తెలిపాడు.తండ్రి వచ్చి ప్రభుత్వ ఆసుపత్రిలో తనను చూపించారు. జెడ్ఓ లక్ష్మి అంజలి దేవి ఫోన్‌లో కేసు వివరాలు తెలుసుకుని, హాస్టల్ సిబ్బందిపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.హాస్టల్‌లో టైం టేబుల్ సక్రమంగా లేకపోవడం, తల్లిదండ్రుల సమావేశాలు జరగకపోవడం, విద్యాబోధనలో లోపాలు ఉన్నప్పటికీ కొట్టడంలో అధిక శ్రద్ధ చూపడం వంటి అంశాలు భక్తులను ఆవేదనలో పడేశాయని వారు తెలిపారు.




# బోరంచ పాఠశాలలో ఇంటర్నల్ మార్క్స వెరిఫికేషన్ బృందం సందర్శన

సందేశం టైమ్స్, నారాయణఖేడ్, ఫిబ్రవరి 24: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మానూర్ మండలం పరిధిలోని బోరంచ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఇంటర్నల్ మార్క్స వెరిఫికేషన్ బృందం సందర్శన నిర్వహించింది. ఈ సందర్భంగా బృందంలోని రాజు, రఘు, దేవిసింగ్ వంటి అధికారులు పదవ తరగతి విద్యార్థుల మార్కులను పరిశీలించి సమీక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివకుమార్ స్వామి, ఉపాధ్యాయులు మరియు ఇతర విద్యా సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్శన ద్వారా విద్యార్థుల అంతర్గత మార్కులు నిశ్శంకంగా, సరైన రీతిలో రికార్డింగ్ అయ్యాయో లేదో పరిశీలించడం లక్ష్యంగా నిర్వహించబడింది.



# గౌరెల్లి ప్రాజెక్టు పూర్తి కోసం ప్రభుత్వం కట్టుబడి: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సందేశం టైమ్స్, సిద్దిపేట, ఫిబ్రవరి 24: కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయనున్న ప్రాజెక్టులలో ముఖ్యమైనది గౌరెల్లి ప్రాజెక్టు అని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. లక్షల హెక్టార్ల ఎకరాల సాగునీరు అందించడానికి సిద్దిపేట జిల్లా అక్కనపేట మండలంలోని గౌరెల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టు పర్యావరణ అనుమతులు, న్యాయపరమైన అవాంతరాల కారణంగా ఆలస్యమయ్యింది. దీనిని అధిగమించి త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సహచర మంత్రి పొన్నం ప్రభాకర్, నిపుణులు, జిల్లా కలెక్టర్లు, అడ్వకేట్ జెనరల్, శాఖాధికారి మరియు ఇతర అధికారులు పాల్గొన్న ప్రత్యేక సమీక్షలో భూసేకరణ, రైతులకు న్యాయపరమైన చెల్లింపులు, జూన్ 2 కి ముందే నిధుల మంజూరుతో పాటు న్యాయపరమైన సమస్యలను అధిగమించేందుకు తగిన ప్రణాళికలు రూపొందించడం, ప్రాజెక్టు సామర్థ్యాన్ని పెంచి పూర్తి చేయడం, అన్ని అవసరమైన చర్యలు వెంటనే చేపట్టడం వంటి అంశాలను సమీక్షించారు.రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు దేవాదుల, గౌరెల్లి తో సహా నీటిపారుదల ప్రాజెక్టులపై వేగవంతమైన చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు.




# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రెండు కొత్త సంక్షేమ పథకాలు; మెట్రో స్వాధీనం, హాస్పిటల్ సేవల్లో సంస్కరణలు

సందేశం టైమ్స్, హైదరాబాద్, ఫిబ్రవరి 24: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రిమండలి సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం, భద్రతకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంలో రెండు ప్రధాన పథకాలు ఆమోదమయ్యాయి: ఉద్యోగుల ప్రమాద బీమా పథకం, దీనిలో ఏ ఉద్యోగి ప్రమాదంలో మరణించినట్లయితే రూ.1.2 కోట్లు, సహజ మరణానికి 60 ఏళ్ల వరకు ఉద్యోగులకు రూ.10 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ అందిస్తుంది; మరియు క్యాష్‌లెస్ ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్, ఇందులో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు మరియు వారి ఆధారిత కుటుంబ సభ్యులు ఆసుపత్రుల్లో ఒక్క రూపాయి చెల్లించకుండా వైద్య సేవలు పొందగలరు, మొత్తం 17.07 లక్షల మందికి ఈ పథకం వర్తిస్తుంది. అలాగే, తెలంగాణ వైద్య విధాన పరిషత్‌ను డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ కేర్‌గా మార్చి ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణను మెరుగుపరచడం, హెచ్ఎండీఏ పరిధిలో 4 గ్రామాలను చేర్చడం, హైదరాబాద్ మెట్రో ఫేజ్-1ను ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకోవడం, రంగారెడ్డి, మహబూబాబాద్, సిద్దిపేట, నల్గొండ, ఖమ్మం, హైదరాబాదు ఇతర జిల్లాల్లో భూముల కేటాయింపు, 300 మెగావాట్ల డేటా సెంటర్లకు రీన్యువబుల్ ఎనర్జీ లైసెన్స్ జారీ వంటి పలు కీలక నిర్ణయాలు తీసుకోబడినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి మీడియా సమావేశంలో తెలిపారు.




# రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు: ఉద్యోగులు, వైద్య సేవలు, మౌలిక సౌకర్యాలు విస్తరణపై ప్రాధాన్యత

సందేశం టైమ్స్, హైదరాబాద్, ఫిబ్రవరి 24: తెలంగాణ రాష్ట్ర కేబినెట్ ప్రధానమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం, వైద్య సేవలు, మౌలిక సౌకర్యాల విస్తరణకు సంబంధించిన కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమాద బీమా పథకం, క్యాష్‌లెస్ ఎంప్లాయి హెల్త్ స్కీమ్ (EHS) ప్రారంభిస్తూ, సుమారు 7.57 లక్షల మందికి భద్రత, 17.07 లక్షల మందికి వైద్య సౌకర్యాలు అందించనున్నట్లు నిర్ణయించింది. అలాగే, తెలంగాణ వైద్య విధాన పరిషత్‌ను డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ కేర్‌గా మార్చి ప్రభుత్వ ఆసుపత్రుల నిధులు, వేతనాలు, వైద్య సేవల సమర్థత పెంపు చేయనుంది. హెచ్ఎండిఎ విస్తరణలో నాలుగు గ్రామాలను చేర్చడం, గ్రేటర్ హైదరాబాద్ లో 300 కిలోమీటర్ల రోడ్ల మెయింటెనెన్స్, మంజీరా వాటర్ సప్లై ఆధునీకరణ, హైదరాబాద్ మెట్రో ఫేజ్ 1 స్వాధీనం, ఫేజ్ 2 విస్తరణ వేగవంతం చేయడం, రంగారెడ్డి కోహెడ్లో మల్టీ మోడల్ లాజిస్టిక్స్ పార్క్, ఫుడ్ ప్రాసెసింగ్ పార్క్, పలు విద్యా, క్రీడా, దేవాదాయ భూముల కేటాయింపు, క్యూర్ ఏరియాలో షాప్స్ వేలం, 300 మెగావాట్ల డేటా సెంటర్లకు రిన్యువబుల్ ఎనర్జీ లైసెన్స్, 2027 జనగణన ఏర్పాట్ల వంటి పథకాలపై కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. ఉద్యోగుల సంక్షేమం, ప్రజాసేవా, నగర, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి, మంత్రి వర్గం హర్షంతో పేర్కొన్నారు.

# టీ20 వరల్డ్ కప్ సూపర్-8: వెస్టిండీస్ 107 పరుగుల ఘన విజయంతో జింబాబ్వేను ఘాటు ఓడింపు




సందేశం టైమ్స్, ముంబై, ఫిబ్రవరి 24: 2026 ఐసీసీ మెన్స్ టీ20 వరల్డ్ కప్ సూపర్-8 గ్రూప్-1 మ్యాచ్‌లో వెస్టిండీస్ క్రికెట్ జట్టు జింబాబ్వేపై అద్భుత విజయాన్ని నమోదు చేసింది. వాంక్‌హేడే స్టేడియంలో సోమవారం జరిగిన మ్యాచ్‌లో వెస్టిండీస్ తొలుత బ్యాటింగ్‌లో దిగింది మరియు టాప్ మొత్తం 254/6 రన్‌లను చేసింది, ఇది టీ20 వరల్డ్ కప్ చరిత్రలో రెండవ అతిపెద్ద స్కోర్‌గా నిలిచింది. షిమ్రోన్ హెట్మేయర్ 85 పరుగుల ధాటిగా పసారి, రోవ్మన్ పావెల్ 59 పరుగులు మరియు షెర్ఫేన్ రదర్‌ఫర్డ్ 31* పరుగులు ఇవ్వడంతో ఈ భారీ స్కోర్ సాధించింది. జింబాబ్వే రెస్ట్ బ్యాటింగ్‌లో 147 పరుగులకే ఆలౌటై వెళ్లింది. గుడకేష్ మోటి 4 వికెట్లను తీసి జింబాబ్వేని కుదెకుండా చేశాడు, అలాగే ఆకియల్ హోసేన్ 3 వికెట్లు తీసాడు. ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ 107 పరుగుల తేడాతో విజయం సాధించి సూపర్-8 గ్రూప్‌లో తమ స్థానాన్ని మరింత బలోపేతం చేసింది.

# గచ్చిబౌలి, కూకట్ పల్లిలో హౌసింగ్ బోర్డు భూములకు రికార్డ్ డిమాండ్

సందేశం టైమ్స్, హైదరాబాద్, ఫిబ్రవరి 24: హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి, కూకట్ పల్లి బాలాజీ నగర్, భౌరంపేట్, చింతల్ తదితర ప్రాంతాల్లోని హౌసింగ్ బోర్డు భూములకు సోమవారం బహిరంగ వేలం నిర్వహించగా, రికార్డు ధరలు పలికాయి. గచ్చిబౌలి 263 చదరపు గజాల ప్లాట్‌కి చదరపు గజం రూ.1.76 లక్షలు, కూకట్ పల్లి 266 చదరపు గజాల ప్లాట్‌కి చదరపు గజం రూ.1.64 లక్షలు, చింతల్, నిజాంపేట్, బౌరంపేట్ ప్రాంతాల్లోని ప్లాట్లు కూడా అధిక ధరలకు అమ్ముడయ్యాయి. మొత్తంగా ఈ భూముల విక్రయాల ద్వారా హౌసింగ్ బోర్డు రూ.34.27 కోట్లు ఆదాయం సొంతం చేసుకుంది. MIG, HIG కేటగిరీల ప్లాట్లకు వచ్చిన భారీ డిమాండ్ తో 50 మంది బిడ్డర్లు పోటీ చేసినట్లు వైస్ చైర్మన్ వి.పి. గౌతం తెలిపారు.

పత్రిక పేరు : సందేశం టైమ్స్ (Sandesham Times) రిజిస్ట్రేషన్ నం. : TGTEL/25/A0348 , టైటిల్ కోడ్ : Sandhesham Times.ప్రచురణ స్థలం :3- 82 వాయిల సింగారం, అనంతగిరి మండలం,సూర్యాపేట జిల్లా, తెలంగాణ – 508206, ప్రచురణకర్త (Publisher): మద్దినేని నాగేశ్వర రావు, సంపాదకులు (Editor) : కాసే అమృత,మొబైల్ : 9052045435, ఈ–మెయిల్ : sandeshamtimes@gmail.com, వెబ్‌సైట్ : www.sandeshamtimes.com,ముద్రణ (Printed at) : సండే ప్రింటింగ్ ప్రెస్ (Sunday Printing Press)3-4297, సరస్వతి కాంప్లెక్స్, SVN కాలనీ, గుంటూరు,ఆంధ్రప్రదేశ్ – 522006.